ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-11-2025,శుక్రవారం

# ఫైనల్‌లో ఉమెన్ ఇన్ బ్లూ




.సెమీఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన అద్భుత ప్రదర్శనతో ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది.

.38 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా పోరాడి గెలిచింది.

.52 ఏళ్ల నిరీక్షణకు తెరదించేందుకు మరో అడుగు మాత్రమే దూరంలో ఉంది.




**ముంబై,అక్టోబర్31:**భారత మహిళా క్రికెట్ (2025) జట్టు చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది.52 ఏళ్ల నిరీక్షణకు తెరదించేందుకు మరో అడుగు మాత్రమే దూరంలో ఉంది.నవీ ముంబై వేదికగా గురువారం జరిగిన సెమీఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన అద్భుత ప్రదర్శనతో ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకుంది.డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి టైటిల్ పోరులో అడుగుపెట్టింది.ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది.భారత బౌలర్లు మొదటి ఓవర్ నుంచే దూకుడుగా బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను చిత్తు చేశారు. రెనుకా సింగ్, పూజా సమర్థవంతంగా బౌలింగ్ చేస్తూ కీలక వికెట్లు తీయగా,ఆస్ట్రేలియా బ్యాటర్లు పెద్ద స్కోరు చేయలేకపోయారు.మెగ్ లానింగ్ (45) ఒక్కరే కొంత ప్రతిఘటన చూపినా,ఇతరులు విఫలమయ్యారు.ఫలితంగా ఆసీస్ జట్టు 48 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది.జెమీమా ఇచ్చిన మూడు సునాయస క్యాచ్‌అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్లకు 341 పరుగులు చేసి గెలుపొందింది. జెమీమా రోడ్రిగ్స్(134 బంతుల్లో 14 ఫోర్లతో 127 నాటౌట్) అజేయ శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. హర్మన్‌ప్రీత్ కౌర్(88బంతుల్లో 10ఫోర్లు, 2సిక్స్‌లతో89)హాఫ్ సెంచరీతో సత్తా చాటింది.ఆసీస్ బౌలర్లలో కిమ్ గార్త్(2/46),అన్నబెల్ సదర్లాండ్(2/69) రెండేసి వికెట్లు తీసారు.చెత్త ఫీల్డింగ్‌తో ఆస్ట్రేలియా విజయాన్ని చేజార్చుకుంది.జెమీమా ఇచ్చిన మూడు సునాయస క్యాచ్‌లను నేలపాలు చేసి మూల్యం చెల్లించుకుంది.2025 ఆదివారం నవీ ముంబై వేదికగా జరిగే ఫైనల్లో ఈ గెలుపుతో టీమిండియా చరిత్ర సృష్టించింది.మహిళలవన్డే క్రికెట్2025) లోనే అత్యధిక పరుగులు చేధించిన జట్టుగానిలిచింది.ఆదివారం నవీ ముంబై వేదికగా జరిగే ఫైనల్లో సౌతాఫ్రికాతో టీమిండియా తలపడనుంది.338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు.ప్రతికా రావల్ స్థానంలో జట్టులోకి వచ్చిన షెఫాలీ వర్మ(10)తీవ్రంగా నిరాశపర్చింది. రెండు బౌండరీలతో జోరు కనబర్చిన షెఫాలీ వర్మను కిమ్ గర్త్ ఎల్బీగా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి జెమీమా రాగా.. స్మృతి మంధాన ఓ భారీ సిక్సర్‌తో దూకుడు కనబర్చింది. కానీ మంధానను కూడా కిమ్ గార్త్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చింది.>>2



# మొంథా తుపాను బీభత్సం పంట నీటిపాలు!

**విజయవాడ,అక్టోబర్31:**మొంథా తుపాను బీభత్సం తెలంగాణ రైతాంగాన్ని అల్లకల్లోలం చేసింది.ఎడతెరిపి లేని వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట నీటిపాలవ్వడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.48 లక్షల ఎకరాల వరకు వివిధ పంటలకు నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.పంట నష్టం వివరాలు, ప్రభావిత జిల్లాలు తుపాను కారణంగా ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న జిల్లాల్లో నష్టం సంభవించింది.పంట నష్టం: వరి 2.82 లక్షల ఎకరాల్లోను,పత్తి 1.52 లక్షల ఎకరాల్లోను దెబ్బతిన్నాయి.ప్రభావిత జిల్లాలు: నల్లగొండ,సూర్యాపేట,కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల్లో పత్తి నష్టం అధికంగా ఉంది.మహబూబాబాద్,వరంగల్,భూపాలపల్లి,వికారాబాద్,రంగారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లాల్లో కూడా పత్తి దెబ్బతింది.మహబూబాబాద్‌లో:వరి 50శాతం మేర, మొక్కజొన్న 70 శాతం మేర దెబ్బతిన్నట్లు లెక్కకడుతున్నారు.వరంగల్,ఖమ్మం:ఇక్కడ పత్తి,వరి,మిరప పంటలు దెబ్బతినడంతో రైతులు పెట్టుబడులు కూడా తిరిగి రావేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధాన్యం,ఇతర ఉత్పత్తుల నష్టం పత్తి దూది పింజ వర్షానికి తడిసి నల్లబడుతుండగా,వరి పైరు నేలకొరిగింది.వరి పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో కురిసిన వర్షాలతో కంకులు మొలకెత్తే ప్రమాదం ఏర్పడింది. కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం,మొక్కజొన్న కూడా పూర్తిగా తడిసిపోయాయి. కూరగాయల తోటలు సైతం దెబ్బతినడంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు,కౌలు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు.ఈ నష్టం కారణంగా చేసిన అప్పులు తీరే మార్గం కనిపించడం లేదని,తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం



**హైదరాబాద్,అక్టోబర్16:**భారత క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్,కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్‌అజారుద్దీన్ తెలంగాణరాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణం చేయించారు.అల్లా పేరుమీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది.కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,దామోదర రాజనర్సింహ,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస రెడ్డిసహా ఇతర కేబినెట్ సహచరులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీజి తేందర్ తదితరులుపాల్గొన్నారు. నిరాడంబరంగా ముగిసిన వేడుకసరిగా మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లోనే ముగియడం గమనార్హం.ప్రమాణ స్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఇతరమంత్రులు,నేతలు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# 2,790 మంది భారతీయులను యు ఎస్ వెనక్కి పంపింది: కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబర్31:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తీసుకుంటున్న కఠిననిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.ముఖ్యంగా అక్రమవలసదారులపైఆయన అమలు చేస్తున్న విధానాలు మరింత కఠినతరంగా మారాయి.ఈ క్రమంలో అమెరికాలో నివసిస్తున్న భారతీయ పౌరుల పై కూడా ఈ ప్రభావంపడింది. అక్రమంగా నివసిస్తున్న 2,790 మందికి పైగా భారతీయులను ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 29వరకు స్వదేశానికి పంపించిందని భారతవిదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఈ కీలక గణాంకాలను వెల్లడించారు.ఈ సందర్భంగానే ఆయనవిలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ.ఈ సంవత్సరం జనవరినుంచి అక్టోబర్ 29వ తేదీ వరకు అమెరికాలో ఉండటానికి కావలసిన అర్హత ప్రమాణాలను పాటించని,అక్రమంగా నివసిస్తున్న 2,790 మందికి పైగా భారతీయపౌరులు స్వదేశానికి తిరిగి వచ్చారు" అని తెలిపారు.విదేశాల్లో అక్రమంగా నివసిస్తున్న వారి ధ్రువపత్రాలను బహిష్కరణ ప్రక్రియ గురించి వివరిస్తూ.విదేశాల్లో అక్రమంగా నివసిస్తున్న వారి ధ్రువపత్రాలను, జాతీయతను క్షుణ్ణంగా పరిశీలించి అది ధ్రువీకరించబడిన తర్వాతే వారిని తిరిగి దేశానికి తీసుకు వస్తున్నామని చెప్పారు.ఈ 2,790 మందికి పైగా పౌరులు అక్టోబర్ 29వ తేదీ వరకు స్వదేశానికి తిరిగి వచ్చారని రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.అమెరికన్ ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఈ భారీ సంఖ్యలో బహిష్కరణలు చోటుచేసుకున్నాయి.భారతీయుల సంఖ్య గురించి కూడా ప్రతినిధి జైస్వాల్ వివరించారు.ఉపాధి వీసా విద్యార్థి వీసా,టూరిస్ట్ వీసా గడువు ముగిసినా లేదా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా.అక్రమంగా సరిహద్దు దాటినా ఇలాంటి బహిష్కరణలు జరుగుతున్నాయి.ఇన్ని వేల మంది భారతీయులు ఒకే సంవత్సరంలో స్వదేశానికి తిరిగి రావడం చూస్తుంటేనే.అమెరికాలో ఇమ్మిగ్రేషన్ నిబంధనల అమలు ఎంత కఠినంగా ఉందో తెలియజేస్తోంది.అయితే అమెరికాతో పాటు ఈ సంవత్సరం యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి బహిష్కరించబడిన భారతీయుల సంఖ్య గురించి కూడా ప్రతినిధి జైస్వాల్ వివరించారు.యూకే నుంచి ఈ ఏడాది సుమారు 100 మంది భారతీయ పౌరులు బహిష్కరించబడ్డారు.వారి జాతీయతను కూడా మా ద్వారా ధ్రువీకరించిన తర్వాతే యూకే ఈ చర్యలు తీసుకుంది" అని ఆయన తెలిపారు.అలాగే భారత ప్రభుత్వం తమ పౌరుల జాతీయతను ధ్రువీకరించే ప్రక్రియలో చురుకుగా పాల్గొంటూ.ఈ అంతర్జాతీయ బహిష్కరణ ప్రక్రియ సక్రమంగా,ఎలాంటి అడ్డంకులు లేకుండా జరిగేలా చూస్తోందని కూడా రణదీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

# ఈరోజు బంగారం ధరలు తగ్గుముఖం



**న్యూఢిల్లీ,అక్టోబర్31:**ఈరోజు అక్టోబర్31న బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి.అమెరికా ఫెడ్ రేటు తగ్గింపులపై అనిశ్చితి,డాలర్ బలపడడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారంధరలు తగ్గుముఖంపట్టాయి.అయితే ఈ నెలలో మూడో వరుస లాభదాయకమైన నెలగా నమోదయ్యే అవకాశంఉంది.ముంబైలో 24క్యారెట్ బంగారం ధర10 గ్రాములకు రూ.1,22,410గా ఉండగా, 22 క్యారెట్ బంగారం ధర రూ.1,12,210గా ఉంది.ఈధరల్లో జీఎస్టీ,మేకింగ్ ఛార్జీలు లెక్కలో లేవు.వెండి ధర కిలోకు రూ.1,52,100గా ఉంది.ఎంసీఎక్స్ మార్కెట్లో,డిసెంబర్ 5,2025 కాంట్రాక్ట్‌కి గాను బంగారం ధర 0.34 తగ్గి రూ.1,21,093 వద్ద ట్రేడ్ అవుతోంది.వెండి ధర కూడా 0.45తగ్గి రూ.1,48,169 వద్ద ఉంది.అంతర్జాతీయ మార్కెట్లో,అమెరికా స్పాట్ గోల్డ్ ఔన్సుకు 4,004 వద్ద 0.5 తగ్గింది. ఈ నెలలో బంగారం మొత్తం3.9 పెరిగింది.డిసెంబర్ డెలివరీ కోసం అమెరికాగోల్డ్ ఫ్యూచర్స్ 4,016.70 వద్ద స్థిరంగా ఉన్నాయి.బంగారం ధరలు ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్ రేట్లు,దిగుమతి సుంకాలు,పన్నులు మరియు రూపాయి డాలర్ మార్పిడి రేట్ల పై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో బంగారం ఒక సాంప్రదాయ, ఆర్థికవిలువ కలిగిన పెట్టుబడి సాధనం.వివాహాలు,పండుగలు,వేడుకల్లో బంగారం ప్రాముఖ్యత ఎక్కువ.మార్కెట్ పరిస్థితులు తరచుగామారుతున్నందున,పెట్టుబడిదారులు ధరల మార్పులను క్షుణ్ణంగా గమనించడం అత్యంత అవసరం.

# 7న పోలవరం అథారిటీ సమావేశం



**విజయవాడ,అక్టోబర్31:**పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) 17వ సమావేశం నవంబర్ 7వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిషన్ హాల్‌లో పీపీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అధ్యక్షతన జరగనుంది.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాల నీటిపారుదలశాఖలఅధికారులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు.పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎం.రఘురామ్ ఇప్పటికేసభ్యులకు అజెండానుఅందించారు. అజెండాలో కీలక అంశాలు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ అధికారులు పోలవరం ప్రాజెక్టుపురోగతి, 202526 వర్కింగ్ సీజన్ యాక్షన్ ప్లాన్పై వివరించనున్నారు.లెఫ్ట్‌మెయిన్ కెనాల్‌సంబంధిత ప్యాకేజీల పురోగతి,తాజా పరిస్థితుల పై చర్చించనున్నారు.కన్‌స్ట్రక్షన్ స్టేజ్ కోసం త్రిసభ్య కమిటీ రూపొందించిన ఎంవోను ఈ సమావేశంలో ఆమోదించనున్నారు. కాగ్ ఆడిట్ అభ్యంతరాల నేపథ్యంలో 41.15 మీటర్ల నీటి నిల్వకు సంబంధించిన మార్పులు చేర్పులు చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు.అంతర్రాష్ట్ర వివాదాలు,కార్యాలయ మార్పుపోలవరం ప్రాజెక్ట్‌అథారిటీ హెడ్‌క్వార్టర్స్‌ను రాజమండ్రి (బొమ్మూరు)కు షిఫ్ట్ చేసే అంశం పై కూడా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.ఇప్పటికే ప్లానింగ్ అండ్ కన్స్ట్రక్షన్ ఆఫీసు రాజమండ్రి నుంచి పనిచేస్తుండగా,భవిష్యత్తులో ఆ కార్యాలయాన్ని అమరావతికి తరలించే అవకాశం ఉంది.ఈ సమావేశంలో తెలంగాణతో అంతర్రాష్ట్ర వివాదాలు,సబ్‌మెర్జెన్స్ ,డ్రైనేజీ కంజెషన్, భద్రాచలంమణుగూరు ప్రొటెక్షన్ వంటి అంశాలపై కూడా చర్చించనున్నారు.అలాగే, 27 కొత్త పోస్టుల (18 రెగ్యులర్ + 9 ఔట్‌సోర్సింగ్) నియామకాలకు ఆమోదం తెలుపనున్నారు.

# మేయర్ దంపతుల హత్యకేసు.. ఐదుగురికి ఉరిశిక్ష

**విజయవాడ, అక్టోబర్31:**ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో సంచలనం రేపిన మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసుకు సంబంధించిన తీర్పు వెలువడింది.ఈ కేసుపై చిత్తూరు జిల్లా కోర్టు గురువారం నాడు సంచలన తీర్పు ఇచ్చింది.మేయర్ కఠారి అనురాధ,ఆమె భర్త కఠారి మోహన్‌లను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులకు కోర్టు మరణశిక్ష విధించింది. ఈ తీర్పు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.చిత్తూరు జిల్లా 9వ అదనపు జిల్లాజడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఈ తీర్పును వెల్లడించారు.తీర్పు సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ,ఇది సాధారణహత్య కాదు.ప్రభుత్వ కార్యాలయంలో నేరుగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను సవాలు చేసినట్టే.అందుకే ఈ హత్యను మేము తీవ్రంగా పరిగణిస్తున్నాము"అని వ్యాఖ్యానించారు.ఈ కేసులో 1గా చంద్ర శేఖర్‌చింటూ, 2గా వెంకట చలపతి ములబాగల్ వెంకటేశ్,జయప్రకాష్ రెడ్డి,గా మంజునాథ్,గా వెంకటేశ్ గంగన్న పల్లి వెంకటేశ్ ఉన్నారు.వీరంతా చిత్తూరు జిల్లా జైలులో ఉన్నారు.పూర్తి వివరాలుకఠారి మోహన్,అనురాధ దంపతుల హత్య కేసు తీర్పు ఉండటంతో చిత్తూరు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పోలీస్ 30 యాక్ట్ అమలు చేస్తున్నారు.2015 నవంబరు 17న చిత్తూరుకార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ దారుణ హత్యకు గురయ్యారు.బురఖా ధరించి వచ్చిన దుండగులు కత్తులు,తుపాకులతో ఇద్దర్ని దారుణంగా హత్య చేశారు.అనురాధను తుపాకీతో కాల్చి చంపారు.ఇంతలో కాల్పుల శబ్దం విని వచ్చిన ఆమె భర్త కఠారి మోహన్‌ను కత్తులతో >>2



# పోక్సో కేసులో 20 యేళ్ల జైలు



**చిత్తూరు, అక్టోబర్31:** మైనర్‌బాలికను పెళ్లి చేసుకుంటా నని మోసం చేసిపలు మార్లు అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20సంవత్సరాల జైలుశిక్షతో పాటు 10వేలరూపాయల జరిమానాను విధిస్తూ గురువారం చిత్తూరు ఫోక్సో కోర్టు తీర్పు వెలువరించింది.పిటిఎం మండలం మద్దయ్య గారిపల్లికి చెందిన పూలా నరేంద్ర రెడ్డి(31) పిటిఎం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని తాను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని >>2



# ఎన్డీయేే సంచలన హామీలు - కోటి ఉద్యోగాలు

**బిహార్, అక్టోబర్31:**బిహార్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి దిశగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది.ప్రతి వర్గానికి ప్రాధాన్యతనిస్తూ రైతులు,యువత,మహిళలు,కులవృత్తుల అభివృద్ధి కోసం పలు కొత్త పథకాలు అమలు చేయనుంది.రైతుల కోసం పెరిగిన పెట్టుబడి సాయంప్రస్తుతం రైతులకు అందిస్తున్న రూ.6 వేల కర్పూరి ఠాకూర్ కిసాన్ సమ్మాన్ నిధిను రూ.9 వేలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ పథకం కింద రైతులు సంవత్సరానికి మూడు విడతలుగా సాయం పొందుతారు.పెరుగుతున్న ఎరువులు, విత్తనాలు,డీజిల్ ధరల మధ్య రైతులకు ఈ ఆర్థిక సాయం ఉపశమనం కలిగిస్తుంది.యువతకు కోటి ఉద్యోగాలు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కోటి ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుంది.ఇందుకోసం పరిశ్రమల ప్రోత్సాహం,ఐటీపార్కులు,స్టార్టప్ ప్రోత్సాహక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. కొత్తగా ఏర్పడే తయారీ యూనిట్లు,రోడ్డు,రైల్వే ప్రాజెక్టుల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.మహిళల ఆర్థిక శక్తివంతరముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన" కింద ప్రభుత్వం కోటి మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ప్రకటించింది.ఈ పథకం ద్వారా మహిళలకు చిన్న వ్యాపార రుణాలు,నైపుణ్య శిక్షణ,మార్కెట్ లింకేజీ,డిజిటల్ ట్రాన్సాక్షన్ అవగాహన కల్పించనున్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయనున్నారు.ఈబీసీలకు రూ.10 లక్షల సాయం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించనున్నారు. సంప్రదాయ వృత్తులను ఆధునిక పద్ధతులతో అనుసంధానం చేసి, స్థిరమైన ఆదాయ వనరులు కల్పించడమే లక్ష్యం.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి–రోడ్లు,>>2

vishal-web artical-page02:vishal-web artical-page02.qxd 10/31/2025 3:57 PM Page 1



# ఫైనల్‌లో ఉమెన్ ఇన్ బ్లూ

>> 57 బంతుల్లో జెమీమా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా బ్యాట్ ఝులిపించింది.బౌండరీలతో ఆసీస్ బౌలర్లపై ఎదురు దాడికి దిగింది.ఈ క్రమంలో హర్మన్ ప్రీత్ కౌర్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది.అనంతరం హర్మన్ మరింత దూకుడుగా ఆడింది. భారీ సిక్సర్లతో విరుచుకుపడింది.82 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అలనా కింగ్ బౌలింగ్‌లో జెమీమా ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ అలీసా హీలీ నేలపాలు చేసింది.దీప్తి శర్మ దూకుడు ఈ అవకాశంతో జెమీమా చెలరేగింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సైతం వేగంగా పరుగులు రాబట్టింది. సెంచరీ దిశగా సాగిన ఆమెను సదర్లాండ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 167 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన దీప్తి శర్మ కూడా దూకుడు ఆడింది.మూడు బౌండరీలతో జోరు కనబర్చింది. కానీ జెమీమా తప్పిదం కారణంగా ఆమె రనౌట్‌గా వెనుదిరిగింది. దాంతో క్రీజులోకి రిచా ఘోష్ రాగా.. జెమీమా తన క్లాస్ బ్యాటింగ్ కొనసాగించింది. మేఘన్ స్కట్ బౌలింగ్‌లో సింగిల్ తీసి 115 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. కానీ జెమీమా ఎలాంటి సంబరాలు చేసుకోలేదు.రిచా ఘోష్ భారీ సిక్సర్ కనీసం బ్యాట్ కూడా ఎత్తలేదు.జట్టు విజయమే తన ముఖ్యమని భావించింది.106 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సదర్లాండ్ బౌలింగ్‌లో జెమీమా ఇచ్చిన మరో సునాయస క్యాచ్‌ను మెక్‌గ్రాత్ నేలపాలు చేసింది.రిచా ఘోష్ భారీ సిక్సర్‌తో దూకుడు కనబర్చింది.కానీ అనవసర షాట్‌తో వికెట్ పారేసుకుంది.దాంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. అమన్ జోత్‌తో కలిసి జెమీమా విజయం కోసం పోరాడింది. చివర్లో అమన్ జోత్ కౌర్ రెండు బౌండరీలు బాది విజయలాంఛనాన్ని పూర్తి చేసింది.

# పోక్సో కేసులో 20 యేళ్ల జైలు

>> ఆమెను నమ్మించాడు.29 నవంబరు 2023 కంటే ముందే పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికపై పలుమార్లు లైంగికంగా దాడిచేశాడు.ఆపై పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికను పెళ్లి చేసుకోవడం కాదని తేల్చి చెప్పడంతో ఆ మైనర్ బాలిక తాను మోసపోయానని గ్రహించి తండ్రితో కలిసి పిటిఎం పోలీస్ స్టేషన్కు వచ్చి 29 నవంబర్ 2023న ఫిర్యాదు చేసింది.అప్పట్లో మదనపల్లి డిఎస్పీ ఆధ్వర్యంలో ఈకేసు దర్యాప్తు చేసి చిత్తూరు ఫోక్సో కోర్టులో చార్జ్‌షీటు దాఖలుచేశారు.చిత్తూరు ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జిఎం.శంకర్రావు ఈ కేసు విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు వెల్లడించారు.ఈకేసుకు సంబంధించి నిందితుడు పూలా నరేంద్రరెడ్డి పై నేరారోపణ నిజం కావడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,10 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి ఒక లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం తరపున చెల్లించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ను కోర్టు ఆదేశించింది.

# మేయర్ దంపతుల హత్యకేసు..

>> పొడిచి చంపారు.తీవ్రగాయాలైన మోహన్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించగా అదేరోజు సాయంత్రం చనిపోయారు.ఆ వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి కఠారి మోహన్,అనురాధల మేనల్లుడు చంద్రశేఖర్ అలియాస్ చింటూను ప్రధాన నిందితుడిగా అరెస్ట్ చేశారు.ప్రధాన నిందితుడు చింటూ ఈ హత్యలు చేసినందుకు పశ్చాత్తాపపడుతున్నానని ఈ కేసులో మొత్తం 23మందిని అరెస్ట్ చేశారు. ఈ హత్యకేసు విచారణ జరుగుతూ వస్తోంది.ఈ కేసులో ఐదుగురిపై నేరం రుజువు కాగా.. మరో 16మందిపై ఉన్న కేసును కొట్టేస్తున్నట్లు ఈ నెల 24న చిత్తూరు జిల్లా తొమ్మిదో అదనపు కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు తీర్పు ఇచ్చారు.ఆ తర్వాత నిందితుల వాంగ్మూలాలను తీసుకున్నారు. అనంతరం కూడా లాయర్ల వాదనలు కొనసాగాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడు చింటూ ఈ హత్యలు చేసినందుకు పశ్చాత్తాపపడుతున్నానని న్యాయమూర్తి దగ్గర వాపోయాడు.తనకు క్షమాభిక్ష పెడితే వ్యాపారంతో పాటు సంఘ సేవ చేసుకుంటానన్నాడు. మిగిలిన నిందితులూ కూడా అలాగే వేడుకున్నారు. అయితే ఇటీవల కోర్టు ఐదుగురు నిందితులపై నేరం రుజువైనట్లు తేల్చింది.ఉరిశిక్ష విధిస్తూ ఇవాళ తీర్పును ప్రకటించింది.ఈ హత్య జరిగిన దాదాపు పదేళ్ల తర్వాత చిత్తూరు జిల్లా కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది.

# ఎన్డీయే సంచలన హామీలు - కోటి ఉద్యోగాలు

>> రైళ్లు,మెట్రో,విమాన సర్వీసులుబిహార్‌లో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులు విస్తరణ, కొత్త రైల్వే లైన్ల అభివృద్ధి, పట్నా మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తోంది.అదనంగా,బిహార్ నుంచి విదేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించి అంతర్జాతీయ కనెక్టివిటీ పెంచనున్నారు.దీని ద్వారా వ్యాపారాలు,పర్యాటకం,ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా.సామాజిక న్యాయం,సమగ్ర అభివృద్ధి లక్ష్యం ఈ పథకాలన్నీ బిహార్‌లో సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం,ఆర్థిక సమతుల్యత దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న వ్యూహాత్మక అడుగులుగా భావించబడుతున్నాయి.ప్రతి వర్గం ఆర్థికంగా బలపడటమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గమ్మత్తు




**హైదరాబాద్,అక్టోబర్31:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి నెలకొంది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జూబ్లీహిల్స్ అసెంబ్లీనియోజకవర్గంలో అసలు జూబ్లీహిల్స్" ప్రాంతమే లేదు! పేరుతో ఉన్నా,ఇక్కడ ఎక్కువగా బస్తీలు,మధ్యతరగతి ప్రజలే నివసిస్తున్నారు.నియోజకవర్గం పరిధిలో షేక్‌పేట,ఎర్రగడ్డ,బోరబండ,రహ్మత్‌నగర్, వెంగళరావునగర్,యూసుఫ్‌గూడ,సోమాజిగూడ అనే ఏడు డివిజన్లు ఉన్నాయి.జూబ్లీహిల్స్ ప్రాంతంలో నివసించే సినీ,రాజకీయప్రముఖులు ఎక్కువగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోఓటర్లు. అందువల్ల ఈ నియోజకవర్గంలో వీఐపీలు చాలా తక్కువ,సాధారణ ప్రజలే ఎక్కువ.దాదాపు 4 లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో బస్తీప్రాంతాలు ఎక్కువగా ఉండటంతోసామాన్యులసమస్యలే ప్రధాన ఎన్నికల అంశాలు.విద్యావంతులుఉన్నా,వారంతా మధ్యతరగతి జీవన శైలినే అనుసరిస్తున్నారు.పరిపాలనా సౌకర్యాల విష యంలో కూడా ఇక్కడ కొరత ఉంది.ఇటీవల మధురానగర్,బోరబండ పోలీస్ స్టేషన్లు ఏర్పాటైనప్పటికీ,చాలా ప్రాంతాలు ఇంకా పంజాగుట్ట, బంజారాహిల్స్,సనత్‌నగర్, ఫిలింనగర్ వంటి ఇతర నియోజకవర్గాల పోలీస్‌స్టేషన్ల పై ఆధారపడుతున్నాయి.రెవెన్యూ సేవల కోసం కూడా ఖైరతాబాద్,షేక్‌పేట,అమీర్‌పేట మండల కార్యాలయాలకు వెళ్లాల్సివస్తోంది.పేరులో జూబ్లీహిల్స్ ఉన్నా,వాస్తవానికి ఈ నియోజకవర్గం సాధారణ ప్రజలజీవన పరిస్థితులు ప్రతిబింబించే ప్రాంతం. అందుకే ఇక్కడి ఉప ఎన్నికలో సామాన్యుల సమస్యలే ప్రధాన చర్చాంశం అవుతున్నాయి.

# టికెట్ బుకింగ్ స్కామ్‌తో రూ.3 కోట్లు మాయం



**హైదరాబాద్,అక్టోబర్31:**హైదరాబాద్‌లో మరో సైబర్ మోసం బయటపడింది.ఓ ట్రావెల్ కంపెనీ వెబ్‌సైట్‌లో ఉన్న చిన్న సాఫ్ట్‌వేర్ లోపాన్ని ఉపయోగించి దొంగలు భారీ కుంభకోణం సృష్టించారు. బుక్ చేసిన వెంటనే టికెట్ రద్దు చేసే విధానాన్ని దుర్వినియోగం చేసి,కంపెనీ డిజిటల్ వాలెట్ నుంచి సుమారు రూ.3 కోట్లకు పైగా నగదు ఎగవేశారు.ఈ మోసం మూడు నెలల కాలంలో జరిగిందని పోలీసులు తెలిపారు.దీనిపై ఆందోళన చెందిన ట్రావెల్ కంపెనీ అంతర్గతంగా ఆడిట్ నిర్వహించగా ఈ మోసం వెలుగులోకి వచ్చింది.వెంటనే కంపెనీ యాజమాన్యం సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా,దర్యాప్తులో నిందితులుగా చెన్నుపాటి శివన్నారాయణ,కదలి నారాయణస్వామి,అనుగుల రాజ్‌కుమార్,జడ్డ బ్రహ్మయ్య, పెరిచెర్ల వర్మలను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రారంభ విచారణలో ట్రావెల్ సంస్థలోని కొంతమంది ఏజెంట్లు కూడా ఈ మోసంలో పాత్ర వహించినట్టు బయటపడింది.ఈ కేసు సైబర్ నేరాల పెరుగుతున్న దోరణిని మరోసారి బయటపెడుతోంది.సాంకేతిక లోపాలను ఉపయోగించి కంపెనీలకు భారీ నష్టం కలిగిస్తున్న నేరస్తులపై మరింత పర్యవేక్షణ అవసరం ఉందని పోలీసులు హెచ్చరించారు.

# భారతి సిమెంట్స్ మేనేజర్‌పై కేసు నమోదు

**కడప,అక్టోబర్31:**కడప జిల్లాలో జరిగిన భూ మోసం కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనలో భారతి సిమెంట్స్ కంపెనీమేనేజర్ భార్గవ్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భూమి ఇవ్వడానికన్న నెపంతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.వివరాల ప్రకారం,సీకే దిన్నె మండలం మామిళ్లపల్లె గ్రామానికి చెందిన రూ.10 కోట్ల విలువైన భూమిని కేవలం రూ.3కోట్లకే ఇప్పిస్తామని చెప్పి కడపకు చెందిన మహబూబ్ ఖాన్ను కొందరు నమ్మించారు.వారి మాటలు విశ్వసించిన బాధితుడు ఒప్పంద పత్రం రాయించుకొని రూ.60 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించారు.అయితే డబ్బులు తీసుకున్న తర్వాత నిందితులు భూమి చూపించకుండా తప్పించుకోవడం ప్రారంభించారు. అనుమానం వచ్చిన మహబూబ్ ఖాన్ ఆ భూమి వివరాలు సేకరించగా,అది పూర్తిగా వేరే వ్యక్తుల పేర్లలో నమోదు అయ్యిందని తేలింది.దీంతో తాను మోసపోయానని గ్రహించిన ఆయన కోర్టును ఆశ్రయించారు.కోర్టు విచారణ అనంతరం,నిందితులపై కేసు నమోదు చేసి నెలరోజుల్లో చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.ఈ ఆదేశాల మేరకు సీకే దిన్నె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బాధితుడి ఫిర్యాదులో,ఈ భూ ఒప్పందం వెనుక భారతి సిమెంట్స్ మేనేజర్ భార్గవ్ రెడ్డి కీలక పాత్రధారిగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ మోసం మాజీ సీఎం జగన్ అధికార కాలంలో జరిగినదని కూడా ఆరోపించారు.ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# ఫైనల్-ఢిల్లీ పుణేరి పల్టాన్ పోరు ఇవాళ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:**ప్రో కబడ్డీ లీగ్ సీజన్12 ఫైనల్ పోరులో ఇవాళ దబాంగ్ ఢిల్లీ జట్టు,పుణేరి పల్టాన్ జట్టుతో తలపడనుంది.ఢిల్లీలో రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.ఈ సీజన్‌లో రెండు జట్లు అద్భుత ఫారంలో కొనసాగుతూ లీగ్ దశలోనే అగ్రస్థానాల్లో నిలిచాయి.రెండో టైటిల్ కోసం ఢిల్లీ-పుణేరి తలపడి పోరు 2021-22 సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ చాంపియన్‌గా నిలిచింది.ఇక 2023-24 సీజన్‌లో పుణేరి పల్టాన్ టైటిల్ దక్కించుకుంది.ఈసారి ఎవరు గెలిచినా రెండోసారి ఛాంపియన్‌గా అవతరించనున్నారు.ఈనేపథ్యంలో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగే అవకాశం ఉంది.స్టార్ రైడర్స్ పై దృష్టి-అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయిలో రెండు జట్లూ తమ స్టార్ రైడర్స్‌పై ఆధారపడి వ్యూహాలు రూపొందించాయి.ఢిల్లీ జట్టు తరఫున నవీన్ కుమార్,పుణేరి తరఫున అస్లామ్ ఇన్‌అమ్దార్ ఫామ్‌లో ఉండటంతో పోటీ రసవత్తరంగా ఉండబోతోంది.దేశవ్యాప్తంగా అభిమానులు ఈ పోరును ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ ఫైనల్‌తో ప్రో కబడ్డీ లీగ్ సీజన్12 ముగియనుంది.విజేత జట్టు రెండోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంటూ కొత్త చరిత్ర సృష్టించబోతోంది.




# సొంత రాష్ట్రానికి 58 మంది తెలంగాణ ఉద్యోగులు



**విజయవాడ,అక్టోబర్31:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఉద్యోగుల బదిలీ ప్రక్రియను ప్రారంభించింది.రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగుల్లో 58 మందిని వారి స్వరాష్ట్రానికి పంపుతూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ జాబితాలో ప్రధానంగా క్లాస్ 3,క్లాస్4 స్థాయి ఉద్యోగులు ఉన్నారు.తెలంగాణ ప్రభుత్వం పెట్టిన షరతులకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపి,ఈ బదిలీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్ర విభజన సమయంలో కేటాయింపు ప్రక్రియలో కొంతమంది తెలంగాణ ఉద్యోగులు ఏపీ ప్రభుత్వంలో కొనసాగారు.అయితే,వారిలో చాలామంది తమ స్వరాష్ట్రం తెలంగాణలోనే సేవలు కొనసాగించాలని కోరుతూ పలు మార్లు విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వం వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని,తెలంగాణ సర్కార్‌తో చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు 58 మందిని రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇదివరకు 698 మంది తెలంగాణ ఉద్యోగులను కూడా ఏపీ ప్రభుత్వం తిరిగి పంపిన విషయం తెలిసిందే.ఈ నిర్ణయంతో మిగిలిన ఉద్యోగులు కూడా త్వరలోనే తెలంగాణ సర్వీసులో చేరనున్నారు.

# రేవంత్ రెడ్డితో సల్మాన్ ఖాన్ భేటీ..పలు అంశాల పై చర్చలు




**హైదరాబాద్,అక్టోబర్31:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ భేటీ అయ్యారు.ఈ సమావేశం ముంబైలో జరిగింది.కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ శిండే మనవరాలి వివాహ వేడుకలో పాల్గొనేందుకు రేవంత్ నిన్న ముంబైకి వెళ్లారు.ఆ సందర్భంలో సల్మాన్ ఖాన్ ప్రత్యేకంగా సీఎం రేవంత్‌ను కలిశారు.ఈ భేటీ పూర్తిగా స్నేహపూర్వక వాతావరణంలో సాగినట్లు తెలిసింది.సల్మాన్,రేవంత్ రెడ్డి మధ్య సినీ రంగం, తెలంగాణలో సినిమా నిర్మాణ అవకాశాలు,మరియు రాష్ట్రం యొక్క సాంస్కృతిక ప్రాధాన్యత వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.తెలంగాణ రైజింగ్‌కు అంతర్జాతీయ ప్రచారం అందిస్తానని హామీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ అనే నినాదం గురించి సీఎం రేవంత్ వివరించగా,సల్మాన్ ఖాన్ ఆ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, దీన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేసేందుకు సహకరిస్తానని హామీఇచ్చినట్లు తెలుస్తోంది.తెలంగాణఅభివృద్ధి,పెట్టుబడులు, టూరిజం,సినీ రంగ ప్రోత్సాహంపై రేవంత్ చేపడుతున్న కార్యక్రమాలను సల్మాన్ ప్రశంసించినట్లు సమాచారం. ఈ భేటీ రెండు రాష్ట్రాల మధ్య సినీ,సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అవకాశంగా రాజకీయ,సినీ వర్గాలు చూస్తున్నాయి.

# భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది : ప్రధాని మోదీ



**హైదరాబాద్,అక్టోబర్30:**ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు.మన దేశం నిజమైన బలం ఏంటో శత్రుదేశానికి తెలిసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు,భారతదేశ తొలి ఉపప్రధాని,ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయి పటేల్ సందర్భంగా గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు.ఆపరేషన్ సిందూర్ అంశాన్ని ప్రస్తావించారు.ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన శత్రుదేశ భూభాగంలోకి ప్రవేశించి దాడి చేయగలదన్న స్పష్టమైన సందేశాన్ని ప్రపంచానికి పంపిందన్నారు.ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతా చూసింది.మన దేశం నిజమైన బలం ఏంటో పాక్,ఆ ఉగ్రవాదులకు తెలిసింది అని ప్రధాని వ్యాఖ్యానించారు.దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు.

# వీధి కుక్కల కేసులో రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబర్31:** వీధి కుక్కల నియంత్రణ కేసులో సుప్రీంకోర్టు ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.కోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా కంప్లయన్స్ అఫిడవిట్లు సమర్పించని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల అధికారులపై ధర్మాసనం ఖండనలు వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో,నవంబర్ 3న జరిగే తదుపరి విచారణకు సీఎస్‌లు భౌతికంగా హాజరు కావాల్సిందే అని స్పష్టంగా తెలిపింది.సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ [illegible] నాథ్,జస్టిస్ సందీప్ మెహతా నేతృత్వంలోని ధర్మాసనం ముందు వర్చువల్ హాజరు అనుమతించాలని కోరారు. అయితే ధర్మాసనం దీన్ని తిరస్కరించి,కంప్లయన్స్ అఫిడవిట్లు సమర్పించమని చెప్పితే, అవి సమర్పించకపోవడం వల్ల కోర్టు ఆదేశాల పట్ల గౌరవం లేదు.సరే,వారి హాజరు తప్పనిసరిగా చూడాలి అని గట్టి వ్యాఖ్యలు చేసింది.దేశవ్యాప్తంగా నిబంధనల అమలు ఈ కేసును సుప్రీంకోర్టు జూలై 28న సుమోటోగా స్వీకరించింది.ప్రధాన కారణం,దేశంలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్న అంశాలు.కోరుఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల ప్రకారం,అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలు నిబంధనల అమలుకు అవసరమైన వనరులపై పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు సమర్పించాలి.వీధి కుక్కల నియంత్రణలో అవసరమైన వనరులు:డాగ్ పౌండ్లు,పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది,వాహనాలు, బోనులుపశ్చిమ బెంగాల్,తెలంగాణ సీఎస్‌లకు ప్రత్యేక మినహాయింపు ఇచ్చినా,ఇతర రాష్ట్రాలు నవంబర్ 3న హాజరు కావాలి.కోర్టు దేశవ్యాప్తంగా నిబంధనలను సమానంగా అమలు చేయాలని సూచించింది,తద్వారా పిల్లలు రేబిస్ వంటి ప్రమాదాల నుండి రక్షించబడతారు.

# డీప్‌ఫేక్ ను అరికట్టే చట్టాలు రావాలి..చిరంజీవి

**హైదరాబాద్,అక్టోబర్31:**డీప్‌ఫేక్‌లపై ఆందోళన వ్యక్తం చేసిన మెగాస్టార్ చిరంజీవిహైదరాబాద్లో జరిగిన ఏక్తా దివస్ 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, ఆధునిక సాంకేతికత యొక్క ద్వంద్వ ప్రభావం గురించి మాట్లాడారు.ఆయన,టెక్నాలజీ అభివృద్ధితో మంచి విషయాలు పెరిగినట్లే, దుష్పరిణామాలు కూడా పెరుగుతున్నాయని సూచించారు.ఈ సందర్భంగా,సోషల్ మీడియాలో పోర్న్ సైట్లలో ప్రసారమయ్యే తన డీప్‌ఫేక్ వీడియోలవిషయాన్నిప్రస్తావించారు.ఈసంఘటనపైప్రతిస్పందిస్తూ,చిరంజీవి ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలకు భయపడవలసిన అవసరం లేదని,ఇప్పటికే హైదరాబాద్ పోలీస్‌కమిషనర్ సి.వి.ఆనంద్ సజ్జనార్ కేసును పర్యవేక్షిస్తున్నారని వివరించారు.అయితే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరింత పెరగకుండా నిరోధించడానికి ప్రభుత్వం వైపు నుంచి కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయనడిమాండ్ చేశారు.డీప్‌ఫేక్ వంటి సాంకేతిక దుర్వినియోగంపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోకపోతే,సమాజంలోని వ్యక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు ఎదురవు తాయనిహెచ్చరించారు.టెక్నాలజీ దుర్వినియోగాన్ని అరికట్టే చట్టాలు అవసరమని సూచనచిరంజీవి వ్యాఖ్యలు,ఆధునిక సాంకేతికత యొక్క నైతిక అంశాలపై విస్తృత చర్చకు దారితీస్తున్నాయి.డీప్‌ఫేక్ టెక్నాలజీ వ్యక్తిగత గోప్యతను,గౌరవాన్ని ఎలా బలి తీసుకుంటుందో ఈ సంఘటన ఎత్తి చూపుతుంది. సాంకేతిక విప్లవం యొక్క ప్రయోజనాలను అనుభవిస్తున్నప్పుడు,దాని దురుపయోగాల నుంచి సమాజాన్ని రక్షించడానికి సమర్థవంతమైన చట్టపరమైన చట్రం అవసరమని ఇది నొక్కి చెబుతుంది. టెక్నాలజీని నియంత్రించే చట్టాలు దాని అభివృద్ధికి తోడ్పాటు నిస్తూ, ప్రజల హక్కులను కాపాడేలా ఉండాలి.




# మా ఉద్యోగాలను లాగేస్తున్నారు.. అక్కసు వెళ్లగక్కిన యంత్రాంగం




**న్యూఢిల్లీ, అక్టోబర్30:** రెండోసారి పదవిని స్వీకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకాస్త అవకాశం వచ్చినా భారత్ ను నిందిస్తూనే ఉన్నారు.ప్రత్యేకంగా భారతీయులపై ఆయన నిత్యం తన అక్కస్తును వెళ్లగక్కుతూనే ఉన్నారు.కఠిన వీసా నిబంధనలతో విదేశీయుల రాకను యుద్ధప్రాతిపదికంగా అడ్డుకుంటున్నారు. దీంతో ఈ ఏడాది విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య ఘననీయంగా తగ్గింది.అమెరికా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వలసదారులను లక్ష్యంగా చేసుకుంటూ వస్తున్న ట్రంప్ యంత్రాంగం, తాజాగాహెచ్ 1బీవీ సాదారుల పైదృష్టిసారించింది. ఈ వీసా విధానాన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయంటూ అమెరికా లేబర్ డిపార్ట్‌మెంట్ ఎక్స్ వేదికగా ఒక యాడ్ వీడియోను విడుదల చేసింది.భారత్ పై తీవ్ర ఆరోపణలు అమెరికాన్ యువత స్థానంలో కంపెనీలు విదేశీ కార్మికులను నియమించుకుంటున్నాయని తీవ్ర ఆరోపణలు చేసింది. హెచ్1బీ వీసాల ద్వారా తక్కువ జీతాలకు విదేశీయులను పనిలో పెట్టుకుంటూ,స్థానిక అమెరికన్లకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించింది.ఈ వీసా పొందుతున్న వారిలో అత్యధికులు భారతీయులే ఉన్నారని ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం.ఇప్పటికు ట్రంప్ అక్రమ వలసదారులను భారీసంఖ్యలో వారి దేశాలకు పంపించింది. అంతేకాక వారిపై అరెస్టులు,చట్టబద్ధమైన సమావేశాలపై కూడా కఠిన ఆంక్షలు విధిస్తూ వస్తున్నారు.ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ, మరోసారి వలసవాదాన్ని ప్రధాన అస్త్రంగా వాడుతున్నారు. ఇందులో భాగంగానే హెచ్1బీ వీసాను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.

## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే?

**హైదరాబాద్,అక్టోబర్31:** గతంలో మార్చిలో మొదలయ్యే పరీక్షలను,ఈ సంవత్సరం విద్యార్థులు మెయిన్,నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి వీలుగా,ఫిబ్రవరి 25 నుంచే మొదలుపెట్టాల నినిర్ణయించారు.దీని వల్ల విద్యార్థులకు ప్రిపరేషన్ కోసం ఎక్కువ సమయం లభిస్తుందని తెలిపారు.అలాగే ఈ ఏడాది ఎగ్జామ్‌సిలబస్,ప్రాక్టికల్స్ లో జరగబోయే మార్పుల గురించి కూడా వివరించారు.సాధారణంగా ఇంటర్మీడియట్ సెకండ్ఇయర్ లో ప్రాక్టికల్ ల్యాబ్స్ ఉంటాయి.కానీ ఈ ఏడాది.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లో కూడా ల్యాబ్స్,ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలిపారు.అలాగే 12 ఏళ్ళ తర్వాత ఇంటర్ సిలబస్ మార్పులు జరుగబోతున్నట్లు వెల్లయించారు.

వార్త న్యూస్ యాప్

డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD